# ◀ కొత్త రచయితలు

# లవ్ స్టోరీ

## శిథిల హృదయాలు

నా గదిలో నిశి. నా కళ్ళల్లో కసి. నా మెదడులో ఆలోచన. నా మనసులో ఆవేదన.

I am totally frustrated
Hence, Iam gone prostrated.

నేనిప్పుడు ఒక అసాధారణ కక్ష్యలోనికి నెట్టివేయబడుతున్నాను. నాకిష్టమైన వెలుతురు చీకటికి భయపడి దూరంగా పోవడం, నేనంటే ఇష్టపడే భయం నన్ను గాఢంగా పెనవేసుకోవడం ఒకేసారి జరిగిపోయాయి. రాత్రయ్యేటప్పటికి నాకు భయం అధికమవడానికి ఒక బలమైన కారణముంది. నా గదికి ఎదురుగా వుండే ఓ పెద్ద బంగ్లాలో నుండి రోజూ నన్ను తినేసేలా చూసే దెయ్యమే దానికి కారణం. ఆ దెయ్యం చూపుల్లో వ్యక్తమయ్యే జుగుప్సాకరమైన ఆహ్వానం నన్ను ప్రతీరోజూ భయపెడుతుంది. నా గది కిటికీ తలుపులు మూసినా కూడా ఆ కిటికీ చెక్కల్లోంచి దెయ్యపు చూపులు ఎక్స్‌రేల్లా దూసుకువచ్చి నా గుండెను తాకుతూనే వుంటాయి. ఆబాధ భరించలేక గదిని ఖాళీ చేద్దామనుకుంటే హైదరాబాదులో అంత చౌకగా సింగిల్ రూమ్ దొరకడం చాలా కష్టం కాబట్టి ఆ ఆలోచనకు నేను స్వస్తి చెప్పాల్సి వచ్చింది.

ఒక విధంగా నాకూ ఆ దెయ్యాన్ని చూడ్డం అలవాటైపోయిందనే చెప్పాలి. పైశాచికతను మొహానికి పులుముకొని సౌందర్యంగా కనిపించే ఆ దెయ్యాన్ని చూసిన ప్రతీసారీ నా వళ్ళు గగుర్పొడుస్తుంది. అంతేకాదు, నాకిష్టమైన పాశ్చాత్య సంగీతానికి అనుగుణంగా సాగే ఆ దెయ్యపు పద విన్యాసాల్లో ఏదో ఆకర్షణ వున్నా దాని నాట్యం తాలూకు ఛాయలు నన్ను పీడకలల్లా వేధిస్తూనే వుంటాయి.

ప్రతిరాత్రీ ఆ దెయ్యం నన్ను ముద్దుపెట్టుకోవాలనే కోరికను బహిర్గతం చేస్తూ తన రెండు పెదవుల్నీ గుండ్రంగా చేసి నా వైపు గురిపెడుతున్నపుడు పొడలు, మచ్చలు గల విష సర్పమేదో నన్ను కాటేయడానికి వస్తున్నట్లు నా వళ్ళు కంపిస్తుంది. ఆ దెయ్యం ఒకోసారి బోనులో చిక్కుకున్న క్రూర జంతువులా, మాంసం చూపిస్తే మీదకు దూకే చిరుతపులిలా నా కళ్ళకు గోచరిస్తుంది. తాను ఈ సమాజానికి మనిషిలాగా, నాకు దెయ్యంలాగా కనిపిస్తూ పరిహాసం చేస్తూంటే నా వళ్ళు జలదరిస్తుంది. ఇవే ఆలోచనలు పగలూ రాత్రీ! అలాగే నిద్రకు ఒరిగాను. సరిగ్గా రాత్రి పదకొండుగంటలకి ఆ దెయ్యం కిటికీ దగ్గర నిలబడి నావైపే చూస్తూ తన రెండు చేతుల్నీ చాపింది. ఆ చేతులు రెండూ కబంధహస్తాల్లా నన్నెత్తుకెళ్ళడానికి పొడుచుకురావడం చూడగానే నా ఊపిరి ఆగిపోసాగింది. కండ తప్ప ఎముకలే లేని ఆ చేతులు నన్ను తన స్థావరంలోకి బలవంతంగా ఎత్తుకెళ్ళాయి. ఆ దెయ్యం నన్ను పూర్తిగా నగ్నంగా చేసి నా వంక రెప్పవేయకుండా చూస్తుంటే నేను అవమానంతోను, సిగ్గుతోను కృంగిపోయాను. ఆ దెయ్యపు పరిష్వంగంలో బందీనైన నేను అప్పుడే పుట్టిన పసిగుడ్డులా కేకలు వేస్తుంటే, ప్రజలు హాహాకారాలు చేస్తూ నన్ను రక్షించడానికి రావడంతో నాకు మెలకువ వచ్చింది.

It was just a transcendental imagination.
The nightm:re became true later.

తనతో గడిపే ప్రతీరాత్రికీ మంచి పారితోషికం ఇవ్వడమే కాకుండా నా చదువుకి అవసరమయ్యే ఖర్చుని కూడాతానే భరిస్తానంటూ కబురు పంపిందా దెయ్యం. డబ్బు నాకవసరమే కాదనను, కానీ ఆ డబ్బు కోసం శీలాన్ని పోగొట్టుకుని ఆ దెయ్యానికి సుఖాన్నిచ్చే బానిసగా వుండటానికి నా శరీరంగాని, నా మనసుగాని, నా ఆత్మగాని ఇష్టపడలేదు. అయితే ఆ దెయ్యం విషయం పోలీసులకి చెప్పి నాకు రక్షణకల్పించి ఆ దెయ్యంపై చర్య తీసుకోమని అర్థిద్దామంటే చివరికి వాళ్ళు కూడ ఆ దెయ్యానికి దడిసి నాకు సహాయం చేయడానికి బదులు నన్నే ఆ దెయ్యానికి సమర్పిస్తారన్న భయం చేత ఆ ప్రయత్నాన్ని మానుకొన్నాను. చివరికి గత్యంతరం లేక రాత్రిళ్ళు స్నేహితుల రూముల్లో పడుకుంటూనో లేక ఆలస్యంగా వచ్చి ఆదమరచి నిద్రపోతూనో కొద్దిరోజులు ఆ దెయ్యాన్ని మర్చిపోగలిగాను.

నాకొకోసారి అకస్మాత్తుగా జ్వరం రావడం కద్దు. జీవితంలో నేను భయపడేది రెండిటికే. ఒకటి జ్వరానికి, రెండవది దెయ్యానికీనూ. నేనూ నాతోపాటే జ్వరం మంచం మీద పడుకొని వున్నాం. ఇంటివాళ్ళందరూ తిరుపతి వెళ్ళడంతో ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. అందులో నా గది శూన్యంలో నిశ్శబ్దంలాగా, మార్చురీలో ప్రేతంలాగా కనిపిస్తుంటే నేను చచ్చిపోతున్నట్లు ఫీలవసాగాను. ఆ సమయంలో స్నేహితులెవరైనా గదికొస్తే బాగుండుననిపించింది. నాకున్న కొద్దిమంది ఫ్రెండ్స్‌లో ఒక్కరు కూడా నేను కాలేజీకి వెళ్ళకపోవడానికి కారణం తెలుసుకోవడానికి రాకపోయేసరికి నేను మరీ ఒంటరిగా ఫీలవసాగాను. ఇంతలో బయట తలుపు ఎవరో కొట్టడంతో నెమ్మదిగా వెళ్ళి తలుపు తెరిచాను. ఒక వ్యక్తి చేతిలో ఫలహారాలు నిండిన పళ్ళెంతో గుమ్మం దగ్గర నిలబడ్డాడు. చాలా రకాల స్వీట్సు, హాట్స్‌తో పళ్ళెం నిండి వుంది. వాటిలో నాకిష్టమైన బాదం ఖీర్ వుంది. అయితే అవి దెయ్యం పుట్టినరోజు కారణంగా పంపిన ఫలహారాలని తెలియడంతో నా అన్నవాహికలో ఒక విధమైన రిఫ్లెక్స్ కలిగింది.

"ఇప్పుడేమీ వద్దు, నాకు జ్వరంగా వుంది," అనగానే ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. నేను వచ్చి నీరసంగా మంచం మీద వాలిపోయాను. తరువాత మళ్ళీ కాసేపటికి తలుపు కొట్టడం వినిపించింది. విసుగ్గా వెళ్ళి తలుపు తీశాను.

ఎదురుగా ఫియట్ కారులోంచి ఒక అందమైన స్త్రీ దిగి సరాసరి నా గదిలోకి రావడం గమనించిన నేను కలవరపడ్డాను. ఆమెతో పాటు ఆ దెయ్యం దగ్గర పనిచేసే డ్రైవర్ తన చేతిలో మెడికల్ కిట్ పట్టుకుని వుండటంతో ఆ వచ్చే స్త్రీ డాక్టరని అర్థమైంది. ఆమె నన్ను పడుకోమని చెప్పి,నా పల్స్ పరీక్షచేసి, నోటిలో థర్మామీటర్ వుంచింది. "నూటమూడు వుంది. ఏమైనా మందులు వాడారా" అని అడిగిందామె.'లేదు' అని కళ్ళతోనే జవాబిచ్చాను. ఆమె నాకు ఇంజెక్షనిచ్చి, కొన్ని కేప్సూల్స్ రాసిచ్చి ఎలా వాడాలో చెప్పి వెళ్ళింది. ఆమెతో పాటు డ్రైవర్ కూడా వెళ్ళిపోయాడు. వాళ్ళతో పాటు నా గది తలుపులు కూడ వాళ్ళవైపే చూస్తూ వుండిపోయాయి.

మళ్ళీ కాసేపటికి ఆ డ్రైవర్ మందులు, పండ్లు, గ్లూకోజ్ పాకెట్ తీసుకొచ్చి టేబుల్‌పై పెట్టి నా వైపు చూస్తూ నిలబడ్డాడు. నేను అతనివైపు కృతజ్ఞతాపూర్వకంగా చూసి ఇక వెళ్ళిపొమ్మన్నట్లు సైగ చేసాను.

అతను వెళ్ళాక మళ్ళీ ఒంటరితనం, భయం- ఇంత వైద్య సదుపాయం సమకూర్చిన 'దెయ్యం' ఏ మడుగుతుంది బదులుగా! ఈ బెంగతో రాత్రంతా నేను నిద్రలోనే వున్నా నా కళ్ళు తెరుచుకునే వున్నాయి.


మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకు మెలకువ వచ్చినా నా కళ్ళు మూసుకునే వున్నాయి. సడన్‌గా వణుకు రావడంతో నా కళ్ళు తెరచుకున్నాయి. ఎదురుగా కుర్చీలో కూర్చుని నా వైపే


రచయిత చిరునామా.
జాస్తి రామకృష్ణచౌదరి
C/o అజంతా ఫర్నిచర్ కంపెనీ
డోర్ నెం: 4-2-907, రామ్‌కోటి
హైదరాబాద్-500 001

రెప్పవాల్చకుండా చూస్తున్న దెయ్యాన్ని చూడగానే నేను కెవ్వున అరవబోయి తమాయించుకొన్నాను. ధైర్యంగా నా గదిలోకి ప్రవేశించిన దెయ్యం సాహసం నిజంగా మెచ్చుకోవచ్చు! మా ఇంటివాళ్ల అబ్బాయిలు కూడా ఎప్పుడూ నా రూములోకి రావడానికి ధైర్యం చేయలేదు. ఎప్పుడూ తన బంగ్లాలో వుండే ఒక స్మశానంలాంటి గదిలో నుండి చూస్తూ నన్ను భయపెట్టే ఆ దెయ్యం ఈ రోజు నన్ను పాతిపెట్టడానికి ఒక సమాధిని కూడ తీసికొనిరావడం విచిత్రమనిపించలేదు. మా ఇంటివాళ్ళెవరూ లేని కారణంగా దెయ్యానికి ఆ తెగింపు కలిగిందని నేనూహించకపోలేదు.

సౌందర్యపు వెన్నెల విరజిమ్మే వ్యక్తులెందరో ఆ దెయ్యం ఇంటికి రావడం నేను కళ్ళారా చూసాను. వ్యాపార విషయాలపైనా, సాంఘిక, రాజకీయ పరిస్థితులపైనా ఎన్నో గంటలు ఆఇంటిలో చర్చలు జరుగుతాయని నాకు తెలుసు. కానీ ఈ దెయ్యం వేళకాని వేళలో తన పనులు మానుకొని నా గదిలోకి వచ్చి తాపీగా కూర్చోవడంతో నా భవిష్యత్తు మీద నాకు ఆశ అంతరించింది. వళ్ళంతా చెమటలు పట్టి గొంతు తడారిపోతుంటే నా నోరు పెగలలేదు. ఒకోసారి డ్రాక్యులాలా నా వంటిమీద వాలి రక్తాన్ని తాగుతున్నట్టు కలలో కనిపించే దెయ్యం నాకిప్పుడు నిజంగానే డ్రాక్యులాలా కనిపిస్తుంటే నాది నారాసైకలాజికల్ పరిస్థితి అనిమాత్రం నాకనిపించలేదు. నాలో బలహీనత గరిష్టస్థాయికి చేరుకొనేసరికి ఎప్పుడూ దెయ్యంతో మాట్లాడటానికి తెగువచేయని నేను విచిత్రంగా ధైర్యంగా మాట్లాడసాగాను.

"చూడండి, నేనో మెడిసిన్ స్టూడెంట్‌ని. కొన్ని స్థిరమైన అభిప్రాయాలు, నిర్దిష్టమైన ధ్యేయాలు వున్నవాడ్ని. ఎంతో కష్టపడుతూ నన్ను చదివిస్తున్న నా తలిదండ్రులు నా మీద ఎన్నో ఆశలు పెంచుకొన్నారు. నేను నా కుటుంబం పట్ల, నా పట్ల నిర్వర్తించవలసిన విలువైన బాధ్యతలెన్నో వున్నాయి. కానీ మీరు నా జీవితంలోకి ప్రవేశించి అలజడి సృష్టించి వెర్రివాడ్ని చేసి నా జీవితాన్ని నాశనం చేయడానికి ఉత్సాహం చూపడం సబబు కాదు. వివాహితులైన మీరు నా పట్ల ఇలా అశ్లీలంగా ప్రవర్తించడం భావ్యం కాదు. ఎన్నాళ్ళనుండో మీ ప్రవర్తన నన్ను ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వేధిస్తూందని మీరు గ్రహించాలి. ఎక్స్ట్రా మేరిటల్ ఎఫైర్ మీ విషయంలో ఎటువంటి దోషమో, ప్రీమేరిటల్ ఎఫైర్ నా విషయంలో అంతే దోషం. వైవాహిక జీవితానికి కట్టుబడి వుండవలసిన మీరు మీ పరిధిని దాటుతున్నారని నేను మిమ్మల్ని విమర్శించను. అది చెప్పే వయసుకానీ, యోగ్యతకానీ నాకున్నాయని నేననుకోను. కానీ మీరు నా నుండి ఆశిస్తున్నదాన్ని గురించి మాత్రమే నేను మిమ్మల్ని వారించగలను. అంతేకాదు, దుయ్యబట్టగలను కూడా! ఒక మంచి ఫ్రెండ్‌గా మీరు నా గదికి వచ్చి జ్వరంతో వున్న నన్ను పరామర్శించి వెళ్తున్నారని ఈ సమాజం సక్రమంగా సవ్యంగా భావించడానికి దోహదపడే భేషైన రీతిలో మీరు వెళ్ళిపోతే నేను చాలా సంతోషిస్తాను. గతంలో ఓసారి నేను మీమీద పోలీసు కంప్లెయింట్ ఇచ్చి న్యూసెన్స్ కేసు పెడదామనుకున్నాను. అయితే స్వతహాగా ఘర్షణగాని, రభస చేయడంగాని నాకు నచ్చవు. ఎవరైనా తప్పుచేస్తే లేదా చేయడానికి ప్రయత్నిస్తే కళ్ళతోనో లేదా భాషతోనో బుద్ధి చెప్పడం నాకలవాటు. ఇన్నాళ్ళూ మనం ముఖాముఖి కలుసుకోని కారణంగా నాకు మీతో మాట్లాడటానికి అవకాశం కలగలేదు. మీరు నాకు పంపిన లేఖలన్నీ కూడ భద్రంగానూ సజీవంగానూ సమాధి చేయబడ్డాయి.




అయితే ఆ లేఖల అంతరార్థం మీ మీద నాకు హేయ భావాన్ని కలుగజేసింది. నా మెదడులో మూడోవంతు ఇప్పటికే మీ ఆకర్షణలో వుందని మీకు తెలియకపోవచ్చుకానీ నాకు తెలుసది. మీరు నా నుండి నిష్క్రమిస్తేనే నేను నా అధీనంలోకి రాగలను. అప్పుడే నేను నా బాధ్యతలని నిర్వర్తించగలను కూడా..." అంటూ ఆగాను.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

నేను మాట్లాడిన మాటలకి బదులుగా ఆ దెయ్యం నా కళ్ళలోకి సూటిగా చూసింది. ఆ చూపుల లేజర్ కిరణాల్లా నా రెటీనాను తాకాయి. నా మెదడులోని నరాల్లోని కణాల్లోని కేంద్రకాల్లోకి విద్యుత్ తరంగాలు ప్రవహించి నన్ను కొన్ని క్షణాలపాటు అపస్మారకంలోకి తీసుకెళ్ళాయి. దెయ్యం పెదవులు అందంగా కదిలాయి. ఇంతవరకూ ఆ దెయ్యం నాతో కేవలం చూపులతోనూ, తన ముఖకవళికల్లో మార్పుల్ని ప్రదర్శించడం ద్వారా మాత్రమే మాట్లాడింది. అందుకే ఇప్పటివరకూ దెయ్యంగొంతు వినలేకపోయాను. అయితే ఇప్పుడు ఆ గొంతులో వున్న విలక్షణమైన, సంగీతభరితమైన, ఆహ్లాదకరమైన మార్దవం నన్ను ఆశ్చర్యపరిచింది.

"నీ కింకా జ్వరముంది. సాయంత్రం మళ్ళీ డాక్టర్ని పంపిస్తాను. కొద్దిరోజుల పాటు నువ్వు విశ్రాంతి తీసుకోవాలి. పళ్ళు బాగా తినాలి. డోన్ట్ గెట్ ఎక్సయిటెడ్. అయామ్ నాట్ యువర్ ఫో. నువ్వు నన్ను అర్థం చేసుకోలేవని నాకు తెలుసు. ఒక విషయం అర్థం చేసుకోలేనప్పుడు ఎవరైనా అనవసరమైన ఆవేశానికి ఆందోళనకి గురికావడం మామూలే. నువ్వు నన్ను అర్థం చేసుకునేవరకు నీకు నేను శత్రువుగానే కనిపిస్తానని నాకు తెలుసు. అయితే నన్ను నీ నుండి గాని, నిన్ను నా నుండి గాని తప్పించగలిగే పరిస్థితుల్లో నేనిప్పుడు లేను. కాబట్టి నన్ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించమని మాత్రమే నీకు సలహా ఇస్తున్నాను. సరే నేనిక వెళ్తాను. రిలాక్స్ ప్లీజ్" అంటూ వెళ్ళిపోయింది. నేను ఆశ్చర్యంగా ఆ దెయ్యం వెళ్ళినవైపే చూస్తుండిపోయాను. మరో నాలుగు రోజులు ఆ దెయ్యం తాలూకు డాక్టర్ నాకు ట్రీట్‌మెంట్ ఇచ్చింది. వాళ్ళ నౌకరు ప్రతీ రోజు నా దగ్గరకు వస్తూ నా కవసరమైన వస్తువులు సమకూర్చుతూనే వున్నాడు. క్రమేపీ జ్వరం బాగా తగ్గుముఖం పట్టి సత్తువ చేకూరింది.

ఈ సమాజం నోరు, మనసు కూడా చాలా చెడ్డవని నాకు తెలుసు. అందుకే నేను సమాజానికి భయపడతాను. కారణం-సమాజంతో తగవు అంటే నాకు భయం! చాలా రోజుల విశ్రాంతి తరువాత నేను సమాజంలోకి వెళ్ళాను. ఎప్పుడూ దానికి నమస్కరిస్తూ ఎంతో వినయంగా సమాధానమిస్తూ నా దారిన నేను పోతున్నా ఆ సమాజం నన్ను తనలో వ్యక్తిగా భావించలేదు. సమాజం మనసు నిండా పొంగిపొర్లే కల్మషం ప్రతీ మనిషి గొంతులో నుండి వెలువడసాగింది. ఆ దెయ్యానికీ నాకూ ఏదో సంబంధం వుందని అందరు గొణుక్కోవడం నేను విన్నాను. మానవత్వం, న్యాయం, ధర్మం అనే నైతిక విలువల్ని విస్మరించి నాకూ దెయ్యానికీ అక్రమ సంబంధాన్ని అంటకట్టి నడిరోడ్డుని కోర్టు హాలు చేసి ఆ సమస్యని ఒక చర్చనీయమైన అంశంగా పెట్టి వాది, ప్రతివాది, జడ్జిగానీ లేకుండా సమాజం వాదులాడుకోవడం కారణంగా నా మనస్సు బీటలు వారుతుంటే నా కళ్ళనుండి నీటి బిందువుల రాలాయి.

ఒక సందేహం సమస్యగా మారింది. సమస్య సంఘర్షణైంది. సంఘర్షణ సంక్లిష్టమైంది. దాని కారణంగా నా గుండె శబ్దంలోనే నాకు భయం కలిగించే అర్థం విన్పించసాగింది. ఆ దెయ్యానికి డబ్బు, దస్కం పరువు, పరపతీ వున్నాయి. ఒక దెయ్యాన్ని గురించి వింతగా చెప్పుకోవడం మామూలే. అయితే ఆ దెయ్యం అలికిడి విని ఖ్రేదా నీడను చూసో బెదిరి నోరు మూసుకుని సెల్యూట్ కొట్టే సమాజపు ఊసరవెల్లి ప్రవృత్తి నన్నూ నా ఉనికిని సవాలు చేయసాగింది. దెయ్యానికి నా సమస్యను చెప్పి నన్ను రక్షించమని కోరాలని వున్నా ఒక మనిషిగా నేను దెయ్యాన్ని రక్షించమని ఎలా అడగ్గలనో అర్థం కాక ఆ సమస్యని నాదిగానే మిగుల్చుకున్నాను. జీవితంపైన ఎన్నో ఆశలు పెట్టుకుని భవిష్యత్‌పై ఎన్నో కలలు


మీ కోసం

పతిని భావమందు పరమాత్మగా నెంచు
పడతికమరు గతిని పరమటంద్రు
పతిని దూరునట్టి పడతికి దుర్గతే
విశ్వదాభిరామ వినుర వేమ!




మీ ఆహ్లాదం కొరకు ఈ శీర్షికను సమర్పిస్తున్నవారు:

NAGARJUNA FINANCE
నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్-500 482. ఫోన్:228654, 37389, 228157.

Imageads - 91

కున్న నాకు ఓ పరిష్కారం దొరికింద. అయితే, సైనేడ్ తీసుకొవడానికి ముందు రెండు రోజులు, తరువాత రెండు రోజులూ కూడా స్పృహలోలేని నేను ఇప్పుడు స్పృహలోనే వున్నాను. ఏ అవయ వానికి ఆ అవయవం విడిపోయ మనసు, గుండె, మెదడు, రక్తాలకైన గాయాలకి కట్లు కట్టబడి ఆత్మ కూడా సిరంజిపోట్లకు గురై అస్తవ్యస్తంగా హాస్పి టల్లో నేను పడివుంటే నా కళ్ళు దెయ్యం పంపిన లేఖలోని అక్షరాల్ని అనుసరిస్తూ పయనించసాగాయి.

"ప్రియమైన నా మనస్సుకి అభినందనలు.

ఇది నా ఆఖరి లేఖ. ఇదే నా జీవితానికి ఆఖరి లేఖ. నువ్వు తప్పకుండా చదువుతావని ఆశిస్తాను. నీ కేశానికి గాయమైతే నా కాయానికి గాయమైన ట్టుగా విలవిలలాడే నా మనసులోని మాట నీకు చెప్పాలని నా తాపత్రయం. నామీద ద్వేషంతో నీ రక్తం పొగలు గక్కుతూదని నాకు తెలుసు. నా కారణంగా దారుణమైన క్షోభను అనుభవించి, నలు గురిలో అవమమానం పాలై నీ మనసే నీకు శత్రువై ఆత్మహత్య చేసుకుని బ్రతికి బట్టకట్టిన నువ్వు ఇంకా నిర్జీవంగా వున్నావని నాకు తెలుసు. అయితే ఒక లౌకికమైన యథార్థాన్ని నీకు తెలియపరచడం నా ధర్మం. కాబట్టి ఈ ఉత్తరం నీకు వ్రాయడం తప్పలేదు.

వర్ణ వస్త్రాల్లోనూ, నుదుట సింధూరంలోనూ కనిపించే నేను నేనుకాను. నా మనసు ఫులుముకున్న వైధవ్యాన్ని నీవు చూడలేదు. నా భర్త మరణించి అయిదు సంవత్సరాలైంది. అయితే మేము జీవన మధురిమను అనుభవించకుండానే ఆయన అకస్మా త్తుగా ఒక ప్రమాదంలో మరణించడంతో నేను ఒక దుర్భరమైన, నిస్తేజమైన, నిస్సారమైన నరకంలాంటి జీవితంలోకి నెట్టివేయబడ్డాను. ఆస్తి, ఐశ్వర్యం సమృద్ధిగా వున్న నేను వితంతువునైనా కూడా సమా జంలో ఆడదానిగా, ఒంటరిగా, ధైర్యంగా బ్రతుకు వెళ్ళబుచ్చడం చెప్పుకోదగ్గ కష్టం కాలేదు. ధైర్యం నా సహజ లక్షణం కాబట్టి వ్యాపారంలో నా తెలివి తేటలు ప్రయోగించి రాణించి రాజకీయంగా కూడా మంచి పరపతి సంపాదించాను. అయితే నాకు ఎటు వంటి లోటూ లేకపోయినా వయసులో వున్న నేను నా శరీరంలో మండే అగ్ని జ్వాల కారణంగా ప్రకృతి సిద్ధ మైన, భౌతికపరమైన వాంఛలకి మాత్రం అతీతురాల్ని కాలేకపోయాను. ఆ అగ్నిజ్వాల నా కళ్ళల్లోకి కామపర మైన ఆవిరిని ప్రవహింప జేసేది. స్వర్గస్థుడైన నా భర్తకి ద్రోహం చేయకూడదనే నైతిక సిద్ధాంతానికి కట్టుబడి కోర్కెలను తాళ్ళతో బంధిస్తూ, శీలాన్నికాపాడుకుంటూ, మనసుని మభ్యపెట్టుకుంటూ, మానసిక వ్యభిచారం మాత్రం చేస్తూ ఎన్నో రాత్రిళ్ళు నిద్రలేకుండా గడి పాను. ఎందరో వ్యక్తులు నాతో పరిచయానికీ—ఆ పైన ప్రణయానికీ—ఆ పైన పరిణయానికీ ఎగబ డినా నేను ఎవరికీ దేనికీ లొంగలేదు. కేవలం నా అందానికి లేదా వయసుకు లేదా సంపదకి మాత్రమే సమ్మోహితులై నా మీద ప్రేమని ఒలకపోసే ఆ కులీనులతో చేయి కలిపి మలినమవడానికి కనీసం నా ఊహ కూడా ఒప్పుకోలేదు.

నీ విషయంలో.... నీ అందమో నీ సౌష్టవమో నన్ను నీ పట్ల ఆకర్షితురాల్ని చేయలేదు. నీలోవున్న ఏ ప్రత్యేకత కారణంగా నువ్వు నాకు ఆకర్షణ కేంద్రాని వయ్యావో కూడా ఇప్పటికీ నాకు తెలియదంటే నమ్ము. అయితే ఒకటి మాత్రం నిజం. నా భర్త ముఖ కవళికలు, అదే ఛాయ వుండడం కారణంగా నీతో ఒకసారి ప్రణయం సాగించాలనే కోరిక నాలో కలిగింది. ఎవరూ చూడని సమయాల్లో రాత్రిళ్ళు నిన్ను నా కౌగిట్లోకి ఆహ్వానించేదాన్ని. కానీ నువ్వు అసహ్యంతోనూ, ఆగ్రహంతోనూ నన్ను తిరస్కరిం చడం నా గుండెల్లో మంటలు రేపేది. వయసులో వున్న ఓ అందమైన స్త్రీ తానుగా ఆహ్వానిస్తే చలిం చని మగాళ్ళు వుంటారా అన్న ప్రశ్న ఎదురయ్యేది. అందుకే నీ ఆర్థికపరమైన ఇబ్బందుల్ని తెలుసుకుని నిన్ను డబ్బుతో లొంగదీసుకోవాలను కున్నాను. మధు వుకి, మగువకి లొంగని మనిషి వుండొచ్చు. కాని 'మనీ'కి లొంగని మనిషి వుండడనే నా నమ్మకం. అయితే నువ్వు దాన్నీ వమ్ము చేయగలిగావు.

తరువాత నీకు నీమీద కేవలం శారీరకమైన వాంఛ బదులు ఒక ఆత్మీయభావం, ప్రగాఢమైన అనురాగం పుట్టుకొచ్చాయి. సాంప్రదాయాన్ని ఎదిరించైనా సరే నిన్ను పెళ్ళి చేసుకోవాలనే ఆలోచన నాలో బల పడింది. అయితే నా ఉద్దేశ్యాన్ని నీకు చెప్పి నిన్ను ఒప్పించడానికి ప్రయత్నం చేయబోయే సమయంలో నువ్వు జ్వరంతో బాధపడుతున్నావు. అప్పుడు నువ్వు మాట్లాడిన మాటలు నా మనసులో తూటాల్లా దిగబడ్డాయి. నీ మాటలు నన్ను బాధపెట్టినా నిదా నంగా ఆలోచించుకునేందుకు దోహదం చేశాయి. ఒక భావి భారత పౌరుడిగా పరిణతి చెందవలసిన ఓ యువకుడ్ని తుచ్ఛమైన నా శరీరక సౌఖ్యం కోసం లోబరుచుకోవడానికి నేను చేసిన నీచ ప్రయత్నాలు గుర్తుకొచ్చి మొదటిసారిగా నన్ను నేను ఆసహ్యించు కొన్నాను. తరువాత సమాజ రథ చక్రాల క్రింద గులాబి పువ్వు లాంటి నీ హృదయం నలిగిపోవడం తెలిసి నా హృదయాన్ని నేను చిత్రవధ చేసు కున్నాను. నా కారణంగా అనమానాలపాలై నన్ను మాత్రం అవమానించ డానికి ప్రయత్నించకుండా నా జీవితానికి నువ్వు స్వస్తి పలకడానికి చేసిన ప్రయత్నం తెలిసి నా హృదయం మూగవోయింది. నువ్వు సైనైడ్ తీసుకున్నావని తెలిశాక నా కళ్ళు ఎల్లవేళలా వర్షిస్తూనే వున్నాయి.

డియర్, నీతో మరో నిజం చెప్పాలి. నీ జీవితంతో ఆడుకోవాలనే దురభిప్రాయం కానీ నీ భవిష్యత్తుని పాడు చేయాలనే ఆలోచన కానీ నాకెపుడూ లేవు. నీకు ద్రోహం చేయాలనే ఆలోచన కంటే నాకు సంబంధించిన స్వార్థమే నాలో ఎక్కువగా వుండేది. ఒకప్పుడు కందుకూరి వీరేశలింగం, రాజారామ్మోహ నరాయ్ తమ హృదయాలతో విశ్లేషించి అర్థం చేసు కున్న ఒక యువ వితంతువు హృదయంలో నిత్యం రగిలే మనోవ్యథ మాత్రమే నిన్ను బాధించిందని నువ్వు కొంచెం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే నన్ను నువ్వు క్షమించినట్టే!

ఇప్పుడు నాకే రకమైన బాధకాని, వ్యధకాని లేవు. నీ ఆత్మహత్యా ప్రయత్నం నా మనసుని సంస్కరిం చింది. ఒక అతి రహస్యమైన లైంగికాతీత శాస్త్రీయ స్ఫురణ నన్ను వర్ణనాతీతమైన ఆధ్యాత్మిక చింతనలోకి ఆహ్వానించింది. దానికిప్పుడు నేను ఎంతో సంతోషి స్తున్నాను. నువు శ్రద్ధగా చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడివై భరతమాత గర్వించేలా ఒక ఆదర్శనీయ మైన ఉన్నత వ్యక్తిగా రూపొందాలని ఆశిస్తున్నాను. చివరగా నన్ను క్షమించావని నీ మనసులో ఒక్కసారైనా అనుకుంటావని కోటిసార్లు నిన్ను అర్థిస్తూ... నీ ప్రపంచంలోంచి నా ప్రపంచంలోకి మహాభి నిష్క్రి మణం చేస్తూ.

—నేను

ఆ లేఖ లెక్కలేనన్నిసార్లు చదివాను. ఆ లేఖలో ప్రతీ అక్షరంలోనూ ఆమె వదనం నాకు దర్శ నమిచ్చింది. ప్రతీ పదంలోనూ ఆమె మనస్సు గోచరించింది. ప్రతీ వాక్యంలోనూ ఆమె వేదాంతం ప్రస్ఫుటమైంది. ఆ లేఖలో ఊహాకందని స్త్రీ భావన వ్యక్తమైంది. ఆ లేఖలో ఎన్ని అక్షరాలున్నాయో అన్ని సార్లూ నా కళ్ళు స్రవించాయి. అందుకే ఆ రాత్రి నాకు పగలుగానే మిగిలిపోయింది. తెల్లవారేక అద్దం ముందు నిలబడితే నేనే నాకు దెయ్యంలా కనిపించ సాగాను. నా మనసులో నెలకొన్న దేవత కారణంగా నే నెవరికీ దెయ్యంలా మాత్రం కనబడలేదు.

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్